PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :198 | పేజీలు : 8 | వెల రూ.5 | ఆదివారం 09.08.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh







# డిగ్రీ తర్వాతే.. అసలు జీవితం

ప్రభాత సూర్యుడు

- ఎప్పటికప్పుడు నేర్చుకునేవారిదే విజయం
- టెక్నాలజీతో మారుతున్న ఉద్యోగాలు, పరిశ్రమలు..
- యువత నిర్ణయాలే 'వికసిత్ భారత్'కు కీలకం
- వచ్చే 30–35 ఏళ్లు యువతకు అత్యంత కీలకం..
- పరిశోధన, కొత్త ఆలోచనలకు అపార అవకాశాలు



డిగ్రీ పట్టా అందుకున్న తర్వాతే అసలు జీవితం ప్రారంభమవుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో టెక్నాలజీతో పాటు ఉద్యోగాలు, పరిశ్రమల స్వరూపం కూడా మారుతోందని పేర్కొన్నారు. ఈ మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకునేవారే భవిష్యత్తులో విజయం సాధిస్తారని సూచించారు. ఢిల్లీలో శనివారం జరిగిన ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో పాల్గొన్న మోదీ.. 3,000 మందికిపైగా పట్టభద్రులు, 587 మంది పీహెచ్‌డీ విద్యార్థులకు పట్టాలు అందజేశారు.

### 'క్యాంపస్‌లో సిలబస్.. జీవితంలో పరీక్షలు వేరే'

క్యాంపస్‌లో సిలబస్ ఉంటుందని.. జీవితంలో మాత్రం సిలబస్‌కు వెలుపలే పరీక్షలు ఎదురవుతాయని మోదీ అన్నారు. సవాళ్లకు భయపడకుండా వాటిలోనే అవకాశాలను వెతుక్కోవాలని విద్యార్థులకు సూచించారు. ఐఐటీలో ఎదురైన మిడ్‌సెమిస్టర్ పరీక్షలు, అసైన్‌మెంట్లు, ప్రాజెక్టులు, ప్రయోగశాల సమస్యలు వంటి అనుభవాలే భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచాయని చెప్పారు.

### ప్రశ్నించండి.. పరిష్కారాలు కనుగొనండి

యువతలో జిజ్ఞాసను ఎప్పటికీ సజీవంగా ఉంచుకోవాలని ప్రధాని సూచించారు. ఏ విషయాన్నైనా గుడ్డిగా అంగీకరించకుండా ప్రశ్నించాలని.. అయితే ప్రశ్నలతో ఆగిపోకుండా పరిష్కారాలను కనుగొనే ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే 20-30 ఏళ్లలో ప్రపంచం ఎలా ఉండబోతుందో కచ్చితంగా చెప్పలేమని, సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్నందున యువత నిరంతరం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### 'ఆత్మనిర్భర్ భారత్'కు యువతే బలం

భారత్ ఆర్థిక, సాంకేతిక, పారిశ్రామిక స్వావలంబన దిశగా వేగంగా ముందుకు సాగుతోందని మోదీ అన్నారు. సెమీకండక్టర్ రంగంలో దేశం సాధిస్తున్న పురోగతిని ప్రస్తావిస్తూ.. చిప్‌ల నుంచి ఓడల వరకు భారత్‌లోనే తయారయ్యే స్థాయికి దేశం చేరుకోవాలని ఆకాంక్షించారు. స్టార్టప్ విప్లవంలో యువత కీలక పాత్ర పోషించిందని ప్రశంసించారు. యువత తీసుకునే నిర్ణయాలు 'వికసిత్ భారత్' నిర్మాణంపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు.

### ఆరోగ్యానికీ ప్రాధాన్యం

విద్య, కెరీర్‌తో పాటు మానసిక, శారీరక ఆరోగ్యంపైనా శ్రద్ధ పెట్టాలని మోదీ సూచించారు. విజయాన్ని సాధించే క్రమంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. గోబర్ధన్ యోజనను ప్రస్తావిస్తూ.. వ్యవసాయ, సేంద్రియ వ్యర్థాలను సంపదగా మార్చి స్వచ్ఛమైన ఇంధనం, సేంద్రియ ఎరువుల ఉత్పత్తికి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు.

### 'పరం ప్రజ్ఞ' ప్రారంభం

ఈ సందర్భంగా ఐఐటీ ఢిల్లీ సోనిపట్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత అత్యున్నత పనితీరు గల సూపర్ కంప్యూటింగ్ కేంద్రం 'పరం ప్రజ్ఞ'ను ప్రధాని ప్రారంభించారు. ఆధునిక సాంకేతికత, పరిశోధన, కృత్రిమ మేధ రంగాల్లో ఇది విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగపడనుంది.

# సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు: ఉత్తమ్

హైదరాబాద్, ఆగస్టు 8 ప్రభాత సూర్యుడుసాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, R&R కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు.

**రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి..**

2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు.



ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

# మాకు క్షుద్ర రాజకీయాలు తెలియవు: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 8ప్రభాత సూర్యుడుతెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు క్షుద్ర రాజకీయాలు తెలియవు అని పేర్కొన్నారు. క్షుద్ర పూజలంటూ కాంగ్రెస్ నేతలు క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావు గుడికి వెళ్లడం తప్పా? అని ప్రశ్నించారు.



**రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదు..**

స్ట్రెయిట్ రాజకీయాలు మాత్రమే తమకు తెలుసునని కేటీఆర్ స్పష్టం చేశారు. రైతులపై రేవంత్‌రెడ్డికి కనీస పరిజ్ఞానం లేదని తెలిపారు. తాము డిమాండ్ చేస్తేగానీ పంప్‌లు ఎందుకు ఆన్ చేయలేదని ప్రశ్నించారు. సీఎంకు ఎప్పుడు నీళ్ల ఎత్తిపోయాలో కూడా తెలియదని విమర్శించారు. హరీశ్‌రావు ఈ విషయంపై ప్రశ్నించినా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. సీఎం రేవంత్ దృష్టిలో భూమి అంటే రియల్ ఎస్టేట్ అని ఎద్దేవా చేశారు. GRMB ఎజెండాలో 7 వివాదాస్పద అంశాలు ఉన్నాయని కేటీఆర్ ప్రస్తావించారు.



# బెంగుళూరు గేట్ హోటల్ లో ఆగస్టు 8,9 తేదీలలో జరుగుతున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (IJU) జాతీయ కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభించిన సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ది వైర్ మీడియా సంస్థ వ్యవస్థాపకులు సిధార్థ్ వరదరాజన్ లు



బెంగుళూరు ఆగష్టు 8 ప్రభాత సూర్యుడుకర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులోనిబెంగుళూరు గేట్ హోటల్ లో ఆగస్టు 8,9 తేదీలలో జరుగుతున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(IJU) జాతీయ కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభించిన సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ది వైర్ మీడియా సంస్థ వ్యవస్థాపకులు సిధార్థ్ వరదరాజన్ లు. బెంగుళూరు గేట్ హోటల్ లో ఆగస్టు 8,9 తేదీలలో జరుగుతున్న



ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్(IJU) జాతీయ కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభించిన సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ది వైర్ మీడియా సంస్థ వ్యవస్థాపకులు సిధార్థ్ వరదరాజన్ లు. ఐజేయు అధ్యక్షులు బల్విందర్ సింగ్ జమ్ము అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మీడియా అకాడమీ చైర్మన్లు కె. శ్రీనివాస్ రెడ్డి, అంజూమ్ ఖన్నన్, ఐజేయు ప్రధాన కార్యదర్శి డి. సోమసుందర్, జాతీయ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ఎస్.ఎన్. సిన్హాలతో పాటు 23రాష్ట్రాల జర్నలిస్ట్ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జాతీయ కార్యవర్గం పాల్గొంది.




# ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ నారీ శక్తి అభియాన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క

**మహిళలు ఓటు వేసే స్థాయి నుంచి నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలి మంత్రి సీతక్క**

**మహిళల రాజకీయ భాగస్వామ్యమే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది**

**మహిళలను అణిచివేసే ఆన్‌లైన్ ట్రోలింగ్‌ను అడ్డుకోవాలి**

ములుగు ఆగస్టు 8 ప్రభాత సూర్యుడుమహిళలు కేవలం ఓటర్లుగా కాకుండా దేశ భవిష్యత్తును నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నారీ శక్తి అభియాన్ శిక్షణ కార్యక్రమా నికి మంత్రి సీతక్క ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజకీయా ల్లో మహిళల పాత్ర, మహిళా సాధికారత, ప్రజాస్వామ్యంలో మహిళల భాగస్వామ్యం, ఆన్‌లైన్ యుగంలో మహిళలు ఎదు ర్కొంటున్న సవాళ్లపై ఆమె కీలక ఉపన్యాసం చేశారు. మహిళల అభివృద్ధి లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని సీతక్క అన్నారు. మహిళల హక్కులు, సమాన అవకాశాలు, రాజకీయ భాగస్వామ్యం కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా పోరాడిందని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం కేవలం సంక్షేమ కార్యక్రమం కాదని.. అది సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. దేశంలో మహిళల రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు ఓటు హక్కు రావడంతోనే సమానత్వం పూర్తికాదని.. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం, ప్రభుత్వాలను నడిపించే అవకాశం కూడా సమానంగా ఉండాలని అన్నారు. మహిళలు రాజకీయాల్లోకి వస్తే వారి దృష్టి కేవలం రోడ్లు, భవనాలపై మాత్రమే ఉండదని సీతక్క అన్నారు. పిల్లల విద్య, తల్లుల




ఆరోగ్యం, తాగునీరు, అంగన్‌వాడీ కేంద్రాలు, పోషకాహారం, గ్రామీణ జీవనోపాధులు, మహిళల ఆర్థిక స్వావలంబన వంటి అంశాలకు మహిళా నాయకత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ.. మారుమూల అడవుల్లో, గిరిజన ప్రాంతాల్లో ప్రజలతో కలిసి పనిచేసిన అనుభవం మహిళల రాజకీయ భాగస్వామ్యం ఎంత అవసరమో తనకు నేర్పిందని అన్నారు. అవకాశాలు కల్పిస్తే మహిళలు నాయకత్వంలో



అద్భుతంగా రాణించగలరని చెప్పారు. ఆన్‌లైన్ యుగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై మంత్రి సీతక్క తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు ప్రజా సమస్యలను లేవనెత్తినప్పుడు వారి వాదనలకు సమాధానం చెప్పక ుండా వ్యక్తిగత దూషణలు, ట్రోలి ంగ్, అసభ్యకర వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారం, మార్ఫింగ్, బెదిరింపులకు పాల్పడటం ఆందోళనకరమని అన్నారు. మహిళల గొంతును అణిచివేసే డిజిటల్ వేధింపులు కేవలం ఒక మహిళకు ఎదురవుతున్న సమస్య కాదని. అది ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాలని సీతక్క అన్నారు. ఇలాంటి దాడులు రాజకీయాల్లోకి రావాలనుకునే యువతులను కూడా వెనక్కి తగ్గించే ప్రమాదం ఉందని తెలిపారు. రాజకీయ విభేదాలు విధానాలపై ఉండాలి కానీ వ్యక్తులపై కాదని మంత్రి స్పష్టం చేశారు. మహిళలపై ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడే సంస్కృతిని అడ్డుకోవాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలు, మీడియా, డిజిటల్ వేదికలు, పౌర సమాజంపై ఉందన్నారు. తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాల విజయాలను ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రస్తావించారు. చిన్న పొదుపులతో ప్రారంభించిన మహిళలు నేడు వ్యాపారవేత్తలుగా ఎదిగి, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో భాగస్వాములుగా మారారని చెప్పారు. పాఠశాల యూనిఫామ్‌ల తయారీ నుంచి గ్రామీణ జీవనోపాధుల బలోపేతం వరకు మహిళలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు మహిళల గొంతు వినిపించాలని సీతక్క పిలుపునిచ్చారు. మహిళలకు కేవలం ప్రాతినిధ్యం కాకుండా నిర్ణయాధికారం దక్కాలని అన్నారు. మహిళలు భయపడకుండా మాట్లాడాలి. ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేయాలి. నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలి. మహిళలను బలోపేతం చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమేనని మంత్రి సీతక్క అన్నారు.

# శ్రీరామనగర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం

## హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యత గర్భిణీల ఆరోగ్య పరీక్షలు

## వైద్యాధికారి డాక్టర్ భాస్కర్





ములుగు ఆగస్టు 8ప్రభాత సూర్యుడువాజేడు మండలంలో శ్రీరామనగర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు సీజనల్ వ్యాధుల నివారణ, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ, హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతతో పాటు గర్భిణీల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వర్షాకాలంలో సాధారణంగా వచ్చే జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, దోమల నివారణ చర్యలు పాటించడం, కాచి చల్లార్చిన లేదా సురక్షితమైన నీటిని తాగడం, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత, ముఖ్యంగా మానిక ధర్మ సమయంలో పరిశుభ్రత పాటించడం, శానిటరీ న్యాప్‌కిన్లను సక్రమంగా ఉపయోగించడం , వాటిని సురక్షితంగా పారవేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యతపై అవగాహన బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ హెచ్‌పీవీ టీకా ప్రాముఖ్యత గురించి వివరించారు. హెచ్‌పీవీ వైరస్‌కు సంబంధించిన ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ పొందడంలో టీకా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఆరోగ్యశాఖ సూచనల మేరకు హెచ్‌పీవీ టీకా తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో వచ్చే కొన్ని హెచ్‌పీవీ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. టీకాపై విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, టీకా సంబంధిత నిర్ణయాలను ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు మరియు వైద్యుల సలహా మేరకు తీసుకోవాలని సూచించారు. గర్భిణీల ఆరోగ్య పరీక్షలు 20 మందికి వైద్య సేవలు పేరూరు ఉప కేంద్రంనికి చెందిన 20 మంది గర్భిణీలను ఆరోగ్య సిబ్బంది పరిశీలించారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి అవసరమైన పరీక్షలు నిర్వహించి, తగిన సూచనలు , సలహాలు అందించారు. గర్భధారణ సమయంలో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, వైద్యులు సూచించిన మందులు , ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం, ప్రమాద సంకేతాలను గుర్తించడం, ప్రసవం కోసం ముందస్తు ప్రణాళిక చేసుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత సమయంలో ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు వైద్య సిబ్బంది, హెచ్ వి వట్టం సరిత, సిహెచ్ సిఓ పాయం వేణుగోపాలకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ జేమ్స్ లాల్ ఏఎన్ఎం రాజ్యలక్ష్మి , ఆశా కార్యకర్తలు, చింత వసంతాలక్ష్మి, సుగుణ పాఠశాల సిబ్బంది , తిరుపతమ్మ ఆరోగ్య దీపికలు ధనలక్ష్మి , కవిత విద్యార్థినులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్‌లో దొంగతనం కేసు ఛేదింపు -- నిందితుడి అరెస్ట్

**80 గ్రాముల బంగారం, 91 గ్రాముల వెండి రికవరీ**

ప్రభాత సూర్యుడు సిద్దిపేట దౌల్తాబాద్: దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసును పోలీసులు వేగంగా ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేసి చోరీకి గురైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గజ్వేల్ ఏసీపీ శ్రీ ఖ. నర్సింలు గారు వెల్లడించారు. దౌల్తాబాద్ గ్రామానికి చెందిన పాపన్నగారి శ్రీలేఖ ఏ రామొల్ల శ్రీలేఖ, వయస్సు: 25 సంవత్సరాలు గారికి రెండు నెలల క్రితం దౌలతాబాద్ గ్రామానికి చెందిన రామొల్ల శ్రీకాంత్ తో వివాహం జరిగినది. వివాహ సమయం లో 80 గ్రాముల బంగారు ఆబరణాలు వాళ్ళ తల్లితండ్రులు ఇవ్వడం జరిగినది. ఆమె మామ మల్లేశం చిట్టీల వ్యాపారం నిర్వహిస్తూ పిర్యాది తో పాటు దౌలతాబాద్ లో నివసిస్తారు. ఒక నెల క్రితం పిర్యాదురాలు మరియు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి పిర్యాది తల్లిగారి ఇల్లు అయిన మాసాయిపేట మెదక్ జిల్లా కు వెళ్ళడం జరిగినది. తిరిగి తేదీ: 06.08.2026 నాడు ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంటి లోపల బీరువా లో గల బంగారు ఆభరణాలు -- 80 గ్రాములు(ఒక లాంగ్ చైన్, ఒక నెక్లెస్, రెండు రింగులు, ఒక జత కమ్మలు, మాటిలు) మరియు వెండి ఆభరణాలు -- 91 గ్రాములు(మూడు సిల్వర్ బ్రెస్లెట్స్, ఒక వెండి ఉంగరం) దొంగిలించడం గమనించి అదే రోజు దౌలతాబాద్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగినది.ాఆ దౌలతాబాద్



శ్రీ.అరుణ్ కుమార్ గారు కేసు నమోదు చేసి అనుమానితుడు అయిన గుండెకాయ స్వామి, తండ్రి: నర్సయ్య, వయస్సు: 44 సంవత్సరాలు, కులం: ముదిరాజ్, వృత్తి: వ్యవసాయం, నివాసం: దౌల్తాబాద్ గ్రామం మరియు మండలం, సిద్దిపేట జిల్లా ను విచారించగ తెలిపినాడు కదా రామొల్ల మల్లేశం చిట్టీల వ్యాపారం నిర్వహిస్తుండగా, అదే గ్రామానికి చెందిన నిందితుడు, మల్లేశం వద్ద చిట్టీ వేసి ఉండటంతో, చిట్టీ డబ్బులు చెల్లించేందుకు వెళ్లే సమయంలో మల్లేశం డబ్బులను ఇంట్లోని బీరువాలో భద్రపరచడం, బీరువా తాళం ఎక్కడ ఉంచుతున్నాడనే విషయాలను నిందితుడు పలుమార్లు గమనించాడు. పిర్యాది బంగారు ఆభరణాలు మరియు చిట్టీలకు సంబంధించిన డబ్బులు బీరువాలోనే భద్రపరిచి ఉంటారాని నిందితుడు భావించాడు. నిందితుడికి జల్సాలకు డబ్బులు అవసరం కావడంతో, చిట్టీల డబ్బులు మరియు బంగారు ఆభరణాలను దొంగిలించి డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో పథకం వేసుకున్నాడు. ఈ క్రమంలో 02.08.2026 రాత్రి సుమారు 12:00 గంటల సమయంలో, మల్లేశం కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో, నిందితుడు ఇంటి తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించాడు. ముందుగా గమనించి అక్కడ ఉన్న తాళాల సహాయంతో బీరువా మరియు దాని లాకర్‌ను తెరిచి అందులో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించాడు దొంగిలించిన ఆభరణాలను ఎవరికీ దొరకకుండా తన ఇంటి ముందున్న రాళ్లకుప్ప కింద దాచిపెట్టాడు. అరెస్ట్ మరియు రికవరీ:బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దౌల్తాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గజ్వేల్ ఏసీపీ శ్రీ ఖ. నర్సింలు గారి పర్యవేక్షణలో, తోగుట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రా. ఖ. లతీఫ్ గారు మరియు దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీ +. అరుణ్ కుమార్ గారి నేతృత్వంలో దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడు గుండెకాయ స్వామిని అదుపులోకి తీసుకుని విచారించగా, నేరాన్ని అంగీకరించాడు. నిందితుడు చూపించిన రాళ్లకుప్ప వద్ద పంచుల సమక్షంలో దాచిపెట్టిన మొత్తం దొంగిలించిన సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసును సకాలంలో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీ సొత్తును రికవరీ చేసిన జ× శ్రీ రా. ఖ. లతీఫ్, రా× శ్రీ +. అరుణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది ప్రశాంతి, శ్రీకాంత్, ప్రవీణ్, మహమ్మద్ షఫీ లను గజ్వేల్ ఏసీపీ శ్రీ ఖ.నర్సింలు గారు అభినందించారు. నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# సీసీ కెమెరాల జల్లెడ.. పోలీసుల చొరవతో అఖిల్ ఆచూకీ లభ్యం

**పోలీసులకు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**



జవహర్‌నగర్, ప్రభాత సూర్యుడు : గత నెల 26వ తేదీన ఆదివారం అంబేద్కర్‌నగర్‌లోని తన నివాసం నుంచి బయటకు వెళ్లిన 24 ఏళ్ల అఖిల్ కనిపించకుండా పోవడంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు జవహర్‌నగర్ పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనపై పలు వార్తా పత్రికలు, టీవీ చానళ్లలో వచ్చిన కథనాలకు స్పందించిన జవహర్‌నగర్ సీఐ సైదులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి దర్యాప్తును ముమ్మరం చేశారు. తన పేరు చిరునామా కనీసం తల్లిదండ్రుల ఫోన్ నంబర్ కూడా చెప్పలేని స్థితిలో ఉన్న అఖిల్‌ను గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారింది. దీంతో పోలీసులు అంబేద్కర్‌నగర్ నుంచి బోయిన్‌పల్లి వరకు సుమారు 100కు పైగా సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. అఖిల్ ఆ ప్రాంతంలోనే సంచరిస్తున్నట్లు గుర్తించి గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేశారు.ఒకవైపు సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు కొనసాగిస్తూనే మరోవైపు మున్సిపల్ సిబ్బందికి అఖిల్ వివరాలను చేరవేశారు. ఈ క్రమంలో శనివారం ఉదయం బాలానగర్‌లో అర్ధనగ్నంగా తిరుగుతున్న అఖిల్‌ను మున్సిపల్ సిబ్బంది గుర్తించి వెంటనే జవహర్‌నగర్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సీఐ సైదులు ప్రత్యేక బృందాన్ని బాలానగర్‌కు పంపించారు. పోలీసులు అక్కడికి చేరుకుని అఖిల్‌కు దుస్తులు తొడిగించి, సురక్షితంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. అనంతరం అతడిని తల్లిదండ్రులకు అప్పగించారు. తప్పిపోయిన తమ కుమారుడు క్షేమంగా తిరిగి రావడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. అఖిల్ ఆచూకీ కనుగొని తమ కుమారుడిని తమకు అప్పగించిన పోలీసు ఉన్నతాధికారులు, సీఐ సైదులు, పోలీసు సిబ్బంది, అలాగే ఘటనను వెలుగులోకి తీసుకువచ్చిన మీడియా ప్రతినిధులకు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పేద వికలాంగుడి కుటుంబానికి నాయకుల చేయూత

**దశదిన కార్యక్రమానికి వంట సామగ్రి అందజేత**

జవహర్‌నగర్, ఆగస్టు 08 ప్రభాత సూర్యుడు.:జవహర్‌నగర్ 10వ డివిజన్‌కు చెందిన పేద వికలాంగుడు సమ్మయ్య కుటుంబానికి పలువురు నాయకులు, వికలాంగుల సంఘాల ప్రతినిధులు అండగా నిలిచారు.



అనారోగ్యంతో బాధపడుతున్న సమ్మయ్య గతవారం మృతి చెందడంతో, సోమవారం నిర్వహించనున్న దశదిన కార్యక్రమానికి అవసరమైన వంట సామగ్రిని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు, సంఘాల ప్రతినిధులు తమవంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా జవహర్‌నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ మాట్లాడుతూ సమ్మయ్య కుటుంబానికి అండగా ఉంటామని, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి దృష్టికి కుటుంబ పరిస్థితిని తీసుకెళ్లి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. అలాగే కుమార్తెల చదువుకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మెరుగు శివకృష్ణ అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, వికలాంగుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

**విఐపి లకు గిరిజన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి**
**ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి అధికారులు పగడ్బందీ చర్యలు తీసుకోవాలి**
**ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్**

భద్రాచలం ఆగస్టు 8 ప్రభాత సూర్యుడు ఆదివారం గిరిజన భవనంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవ



కార్యక్రమానికి సంబంధించిన ప్రముఖులకు గిరిజన ప్రజలకు అసౌకర్యం కలగకుండా వేరువేరుగా ప్రత్యేక సౌకర్యాలు కల్పించి ఆదివాసి గిరిజన ఐక్య కార్యాచరణ సమితి సభ్యుల సహకారముతో ఘనంగా నిర్వహించేలా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శనివారం నాడు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించే గిరిజన భవనాన్ని మహనీయుల విగ్రహాలు ఉండే ప్రాంతాన్ని అలాగే వీఐపీలకు ప్రజలకు భోజన సౌకర్యాలు కల్పించే ప్రదేశాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు మరియు వివిధ ఆదివాసి గిరిజన సంఘాల నాయకులతోపాటు ప్రజలు అధికంగా వస్తున్నందున వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఘనంగా ఏర్పాట్లు చేయాలని, అంబేద్కర్ సెంటర్, పాత మార్కెట్ సెంటర్ దగ్గర ఉన్న మహనీయుల విగ్రహాల వద్ద జరిగే కార్యక్రమాలు మొదలుకొని బ్రిడ్జి సెంటర్ వరకు నిర్వహించే ర్యాలీ సమయంలో మరియు గిరిజన భవనంలో జరిగే కార్యక్రమం వరకు ఎటువంటి లోటుపాట్లు రాకుండా జాగ్రత్తలు వహించాలని, అదేవిధంగా గిరిజన భవనంలో నిర్వహించే ఆదివాసి సాంప్రదాయ ప్రకారము జరిగే పూజా కార్యక్రమం మొదలుకొని ప్రముఖుల ప్రసంగాలు మరియు వివిధ పాఠశాలల బాలబాలికల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు అయిపోయే వరకు పగడ్బందీ చర్యలు తీసుకునేలా అధికారులను నియమించడం జరిగిందని, భోజన ఏర్పాట్లు కూడా వీఐపీలకు ప్రజలకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశామని, ప్రముఖులు మరియు జిల్లా అధికారులకు




సంబంధించిన వాహనాలను పార్కింగ్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి వచ్చే ఆదివాసి ఐక్య కార్యాచరణ సభ్యులు ఆదివాసి గిరిజన పెద్దలు యువకులు గిరిజన మహిళలు అందరూ అధికారులకు సహకరించి ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, టీఏ శ్రీనివాస్, ఏటీడీవో రాధమ్మ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మేనేజర్ ఆదినారాయణ, జి పి సిబ్బంది వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమం

**ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ పిలుపు**

మణుగూరు, ఆగస్టు 8 ప్రభాత సూర్యుడు : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, ఆత్మగౌరవం, జీవనాధారాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉద్యమించాలని మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ పిలుపునిచ్చారు. శనివారం ఆమె మాట్లాడుతుతూ, ఆదివాసీ సమాజం దేశ సంస్కృతి, ప్రకృతి పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తోందని ఆమె పేర్కొన్నారు.తరతరాలుగా అడవులు, భూములను ఆధారంగా చేసుకుని జీవిస్తున్న ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను సంపూర్ణంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ముఖ్యంగా ఆదివాసీ భూముల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు,



పోడు భూముల సమస్యల పరిష్కారం, గ్రామసభల హక్కుల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.ఆదివాసీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, విద్యుత్, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాలని పాల్వంచ దుర్గ అన్నారు. ఆదివాసీ యువతకు ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలు, ఆచారాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసీల జీవనాధారాలకు, అస్తిత్వానికి నష్టం కలిగించే చర్యలు చేపట్టకుండా వారి అభిప్రాయాలను గౌరవించాలని కోరారు."జల్--జంగల్--జమీన్‌పై ఆదివాసీల హక్కులను కాపాడటమే నిజమైన అభివృద్ధి" అని ఆమె పేర్కొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**ఆదివాసీ ప్రజలకు చర్ల మండలం ఆదివాసీ జేఏసీ పిలుపు.**



ప్రభాత సూర్యుడు..చర్ల: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఆగస్టు 9 సందర్భంగా చర్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న కొమరం భీమ్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసి విజయవంతం చేయాలని చర్ల మండలం ఆదివాసీ జేఏసీ పిలుపునిచ్చింది.ఆదివాసీ హక్కులు, ఆత్మగౌరవం, జల్--జంగల్--జమీన్ కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలనిఆదివాసీ జేఏసీ చైర్మన్ వాసం. ముసలయ్య,నూగురు మార్కెట్ కమిటీ చైర్మన్ఇర్ప. శ్రీనివాస్ రావు, ఇర్ప. రాజు దొర, సోయం. రాజారావు, ఇర్ప. వసంత్, సరేం. సమ్మయ్య, శ్యామల. రామారావు, బెండబోయిన మురళి మోహన్, ఇర్ప. ప్రకాష్, పూనెం. వరప్రసాద్, శ్యామల. తరుణ్, పరిష్క. వినయ్, పొడియం. మురళి, తెల్లం. లక్ష్మణ్ రావు, నూపా. రమేష్, కోరం. బిక్షపతి, పూనెం. రవికిరణ్, కలం. శ్రీను తదితరజేఏసీ నాయకులు పేర్కొన్నారు.ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, హక్కుల పరిరక్షణకు ప్రతీకగా నిలవాలని వారు అన్నారు. చర్ల మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఆదివాసీ ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు, ఆదివాసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఆదివాసీ ఐక్యతే మన బలం -- హక్కుల పరిరక్షణే మన లక్ష్యం అనే నినాదంతో అందరూ ఐక్యంగా పాల్గొనాలని చర్ల మండలం ఆదివాసీ జేఏసీ విజ్ఞప్తి చేసింది.

# ఆగస్టు 9 ఆదివాసీ ప్రపంచ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

**1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి: ఆదివాసీ సంఘాల జేఏసీ**




ములుగు ఆగస్టు 8 ప్రభాత సూర్యుడు ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 9న నిర్వహించనున్న ఆదివాసీ ప్రపంచ దినోత్సవాన్ని జయప్రదం చేయడంతో పాటు, ఆదివాసీల హక్కుల పరిరక్షణకు 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ పిలుపునిచ్చింది.ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని నాయకులు కోరారు. ఆదివాసీ హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఆగస్టు 9న జరిగే ఆదివాసీ ప్రపంచ దినోత్సవ కార్యక్రమాలు, ర్యాలీలో ఆదివాసీలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు రామచందర్, సతీష్, సర్వేష్ నరసింహమూర్తి , శంకర్ , ప్రతాప్, వెంకటకృష్ణ, మహేష్, , నారాయణ, ప్రసాద్, తదితరులు కోరారు

# పోచమ్మ తల్లి బోనాల ఏర్పాట్ల పరిశీలన

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు**

దమ్మాయిగూడ ఆగష్టు 08 ప్రభాత సూర్యుడు శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని దేవాలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లను సీఐ సైదులు పరిశీలించారు. దేవాలయ పరిసరాలను పరిశీలించి, బోనాల సందర్భంగా భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



# బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా బీటెక్ ఓరియంటేషన్ డే

**- విద్యార్థులు భవిష్యత్తుపై దృష్టి సారించాలి: కసిరెడ్డి నారాయణరెడ్డి**

అబ్దుల్లాపూర్‌మెట్ – ప్రభాత సూర్యుడు విద్యార్థులు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని విద్యతోపాటు నైపుణ్యాన్ని కూడా పెంపొందించుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే, బ్రిలియంట్ గ్రూప్స్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలోని బ్రిలియంట్ ఇంజినీరింగ్ కళాశాలలో నూతన బీటెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్రిలియంట్ కళాశాల వైస్ చైర్మన్ కసిరెడ్డి దుర్గా ప్రసాద్ రెడ్డి అధ్యక్షత వహించగా, కల్వకుర్తి ఎమ్మెల్యే, బ్రిలియంట్ గ్రూప్స్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, రిటైర్డ్ సైంటిస్ట్ ప్రొఫెసర్ పాటిబండ్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు అసాంఘిక కార్యకలాపాల వైపు ఆకర్షితులు కాకుండా తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య, నైపుణ్యాభివృద్ధిపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. విద్యార్థి దశలో ఏర్పరచుకునే లక్ష్యాలు, అలవాట్లు భవిష్యత్ జీవితంపై ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. బ్రిలియంట్ కళాశాలలో చదివిన ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, కళాశాల ప్లేస్‌మెంట్లలో మంచి స్థానం సాధిస్తూ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ పాటిబండ్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను కేవలం డిగ్రీ సాధించే లక్ష్యంగా కాకుండా భవిష్యత్ కెరీర్‌కు బలమైన పునాదిగా మలచుకోవాలని సూచించారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం నేర్చుకుంటూ, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని, శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల వైస్ చైర్మన్ కసిరెడ్డి దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, నూతన విద్యార్థులకు కళాశాలలోని విద్యా, సాంకేతిక, ప్రయోగశాల, ప్లేస్‌మెంట్ అవకాశాలను సమర్థంగా వినియోగించుకునేలా అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల విద్యా విధానం, అకడమిక్ కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్ అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి. డిన్ కుమార్, బ్రిలియంట్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్ఓడీలు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.








# విజయ్ ఫ్యామిలీకి గుడ్ న్యూస్?.. సంగీత డివోర్స్ పిటిషన్ వెనక్కి!

తమిళనాడు రాజకీయాల్లో, అలాగే సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరియు ఆయన సతీమణి సంగీతల విడాకుల వ్యవహారంలో ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. తమిళనాడు రాజకీయాల్లో, అలాగే సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ మరియు ఆయన సతీమణి సంగీతల విడాకుల వ్యవహారంలో ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. గత కొన్ని నెలలుగా కోర్టు పరిధిలో ఉన్న విడాకుల పిటిషన్‌ను సంగీత వెనక్కి తీసుకున్నట్లు ఊహాగానాలు జోరందుకున్నాయి. ఇటీవల ఆయన కుమారుడు



విజయ్ గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. ఈ పరిణామంతో విజయ్ అభిమానుల్లో సరికొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఈ అంశానికి సంబంధించిన వివరాలు ఇప్పుడు చూద్దాం. గత ఆరేడు నెలలుగా తమిళనాడు సినీ, రాజకీయ వర్గాల్లో విజయ్ – సంగీతల దాంపత్య జీవితంపై రకరకాల వార్తలు చక్కర్లు కొట్టాయి. ముఖ్యంగా ఎన్నికల సమయానికి ముందు సంగీత విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడం అప్పట్లో పెద్ద సంచలనంగా మారింది. ఇక దీంతో వీరి కుటుంబంలో విభేదాలు వచ్చాయని, ఇక వీరిద్దరూ విడిపోవడం ఖాయమనే ప్రచారం ముమ్మరంగా జరిగింది. కోర్టు కేసు కొట్టివేత ప్రచారం: ఇక తమిళనాడులోని చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో సంగీత దాఖలు చేసిన పిటిషన్‌ను ఆమె తాజాగా ఉపసంహరించుకున్నారనే వార్త వైరల్ అవుతోంది. భర్తపై పెట్టిన పిటిషన్‌ను వాపసు తీసుకుంటున్నట్లు తెలుపడంతో న్యాయస్థానం ఈ విడాకుల కేసును అధికారికంగా కొట్టేసిందని ప్రచారం జరుగుతోంది. దీంతో విజయ్ ఫ్యామిలీకి మరియు ఆయన అభిమానులకు ఇది ఒక రకంగా ఊరట కలిగించే వార్తగానే చెప్పుకోవచ్చు. 27 ఏళ్ల బంధంలో ఊహించని మలుపు: విజయ్, సంగీత 1999లో వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సుదీర్ఘంగా 27 ఏళ్ల పాటు ఎంతో అన్యోన్యంగా సాగిన వీరి వైవాహిక జీవితంలో సరిగ్గా విజయ్ రాజకీయ ప్రయాణం ఊపందుకుంటున్న సమయంలో ఈ వివాదం రావడం తీవ్ర చర్చకు దారితీసింది. అయితే ఇప్పుడు మనస్పర్థలు తొలిగిపోయి ఇద్దరి మధ్య రాజీ కుదిరిందని, మళ్లీ కలిసిపోయారని టాక్. అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే: సంగీత తన విడాకుల పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ఇరువైపుల నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం ఇవన్నీ మీడియా మరియు సోషల్ మీడియా వర్గాల్లో వస్తున్న ఊహాగానాలు మాత్రమే. కాబట్టి ఈ విషయంలో క్లారిటీ రావాలంటే దంపతుల నుంచి లేదా వారి న్యాయవాదుల నుంచి అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడక తప్పదు. ఏదేమైనా చాలా కాలంగా సాగుతున్న ఈ విడాకుల వివాదానికి ఎండ్ కార్డ్ పడి, విజయ్ – సంగీతలు మళ్లీ కలిసి ఉంటే అభిమానులకు అంతకంటే గుడ్ న్యూస్ మరొకటి ఉండదు. ఒకవేళ విడాకుల పిటిషన్ ఉపసంహరణ వార్త నిజమే అయితే, విజయ్ కుటుంబంలో మళ్లీ సంతోషాలు వెల్లివిరిసినట్లే. త్వరలోనే ఈ వ్యవహారంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## విశ్వనాథ్ అండ్ సన్స్ ట్రైలర్ టాక్.. ఎలా ఉందంటే..

సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విశ్వనాథ్ అండ్ సన్స్. చాలా రోజులుగా ఓ వర్గం ఆడియెన్స్ లో క్యూరియాసిటి క్రియేట్ చేస్తున్న ఈ సినిమా ట్రైలర్ మొత్తానికి విడుదలైంది. సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విశ్వనాథ్ అండ్ సన్స్. చాలా రోజులుగా ఓ వర్గం ఆడియెన్స్ లో క్యూరియాసిటి క్రియేట్ చేస్తున్న ఈ సినిమా ట్రైలర్ మొత్తానికి విడుదలైంది. ఇక ఆగస్టు 14వ తేదీన ఈ సినిమా థియేటర్లలోకి రాబోతోంది. అయితే ఈ ట్రైలర్ చూసిన తర్వాత సినిమాపై బజ్ మళ్ళీ పెరిగేలా ఉంది. సూర్య సంజయ్ విశ్వనాథ్ అనే ఇంటర్నేషనల్ పిస్టల్ షూటర్ పాత్రలో కనిపిస్తున్నారు. ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించాలనే లక్ష్యంతో సంజయ్ ప్రయాణం మొదలవుతుంది. ఆ తర్వాత కథలో ఒక ఎమోషనల్ టర్న్ వస్తుంది. అభయ్ అనే చిన్న పిల్లాడికి బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అవసరం కావడం, డోనర్ కోసం వారు శాన్ ఫ్రాన్సిస్కో వెళ్లడం ట్రైలర్ లో చూపించారు. ఇంత చిన్న వయసులో అంత పెద్ద ఆపరేషన్ అనగానే మనసు కదిలిపోతుంది. ఈ ట్రాక్ సినిమాకు మెయిన్ పిల్లర్ గా నిలుస్తుందని అర్థమవుతుంది.



ఈ సినిమాలో సూర్య లుక్స్ చాలా కొత్తగా, స్టైలిష్ గా ఉన్నాయి. డబ్బు, స్టేటస్ అన్నీ మనకు సౌకర్యం అవ్వాలి, అహంకారం కాకూడదు అని ఆయన చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీ మ్యాన్ గా, స్పోర్ట్స్ పర్సన్ గా రెండు వేరియేషన్స్ లో సెటిల్డ్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు. కళ్ళలో కనిపించే బాధ, లక్ష్యం సాధించాలనే కసి రెండూ స్క్రీన్ పై బాగా పండాయి. నాచురల్ గా నటించారు. హీరోయిన్ మమితా బైజు స్క్రీన్ ప్రెజెన్స్ ట్రైలర్ కు ఫుల్ పాజిటివ్ వైబ్ తీసుకొచ్చింది. సూర్యతో ఆమె కెమిస్ట్రీ చాలా క్యూట్ గా వర్కౌట్ అయింది. ఇద్దరి మధ్య చాలా ఏజ్ గ్యాప్ కనిపిస్తోంది. ఆ లవ్ కెమిస్ట్రీ హైలెట్ కానున్నట్లు అర్థమవుతుంది. ఒక పూల్ లో ఆమెను సూర్య తోసేసే సీన్ సరదాగా ఉంది. నువ్వు నన్ను మిస్ అవుతావా అని పిల్లాడిని ఆమె అడిగే సీన్ బాగుంది. చివర్లో సూర్య బొమ్మ కార్లు పట్టుకుని ఆడుకుంటుంటే, చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావ్ ఏంటి అని వేసే పంచ్ నవ్విస్తుంది. వెంకీ అట్లూరి రాసిన డైలాగ్స్ ఈ ట్రైలర్ కు అసలైన ప్రాణం పోశాయి. "మనుషులు విడిపోయేది గొడవల వల్ల కాదండీ, ఒక గొడవ తర్వాత ఎలా మాట్లాడాలో తెలియక" అని సూర్య చెప్పిన మాట నేరుగా మనసుకు హత్తుకుంటుంది. గెలిచేదాకా ఆపకూడదు, గెలిచిన తర్వాత ఆ గెలుపు గురించి ఎక్కువగా మాట్లాడుకోకూడదు అనే డైలాగ్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది. ఇక జివి ప్రకాష్ కుమార్ ఇచ్చిన మ్యూజిక్ ఎమోషనల్ సీన్స్ కి పర్ఫెక్ట్ గా సెట్ అయింది. విజువల్స్ కూడా చాలా రిచ్ గా ఉన్నాయి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థలు ఈ చిత్రాన్ని భారీగా నిర్మించాయి. రాధికా శరత్ కుమార్ తో పాటు ఇతర నటీనటులు తమ తమ పాత్రల్లో చక్కగా ఒదిగిపోయారు. యాక్షన్, స్పోర్ట్స్, ఫ్యామిలీ డ్రామా లాంటి అంశాలు అన్నీ కరెక్ట్ గా మిక్స్ చేసిన ఈ సినిమా పాజిటివ్ రెస్పాన్స్ అందుకునే అవకాశం ఉంది. మరి థియేటర్స్ లో ఎలాంటి టాక్ ను అందుకుంటుందో చూడాలి.

## 'కొరియన్ కనకరాజు' అదరగొట్టేస్తున్నాడు.. అక్కడ కూడా..!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొరియన్ కనకరాజు' థియేటర్లలో విడుదలై మంచి టాక్ తెచ్చుకుంటోంది. రితిక నాయక్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రంలో సత్య, శ్రీనివాస్ అవసరాల,
మురళీధర్ గౌడ్ ఇతర కీలక పాత్రల్లో ఆకట్టుకున్నారు. యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాకు తమన్ సంగీతం సమకూర్చారు.?ఇక యుఎస్ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి ఓపెనింగ్స్ సాధించింది. అక్కడ ఇప్పటివరకు 125ఖ డాలర్ల గ్రాస్ మార్కును దాటి వసూళ్లతో దూసుకుపోతోంది.
వరుణ్ తేజ్ గత కొన్ని చిత్రాలు ఓవర్సీస్‌లో సరిగ్గా రాణించని నేపథ్యంలో ఈ ప్రారంభ వసూళ్లు ఆయన కెరీర్‌కు మంచి ఊరటనిచ్చాయి.
శుక్రవారం కూడా కలెక్షన్లు బలంగా ఉండటంతో రాబోయే రోజుల్లో వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## మరింత ఆలస్యం కానున్న 'గాడ్ ఆఫ్ వార్'..?

'అరవింద సమేత వీర రాఘవ' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత, యంగ్‌టైగర్ ఎన్టీఆర్ మరియు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ మళ్లీ రిపీట్ కాబోతోంది. వీరు కలిసి చేయనున్న ఈ భారీ ప్రాజెక్ట్‌కి 'గాడ్ ఆఫ్ వార్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు సమాచారం. సుబ్రహ్మణ్య స్వామి కథల ఆధారంగా ఒక పౌరాణిక యాక్షన్ ఎపిక్‌గా రూపుదిద్దుకోనున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ పవర్ ఫుల్ యోధుడి పాత్రలో కనిపించనున్నాడట. ఈ సినిమా ప్రీ-ప్రొడక్షన్ పనులను 2027 మార్చి తర్వాత ప్రారంభించి, అదే సంవత్సరం సెకండ్ హాఫ్ లో షూటింగ్‌ను పట్టాలెక్కించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఇటీవల జరిగిన భుజం గాయం నుండి కోలుకుంటున్నాడు. వైద్యుల సలహా మేరకు విశ్రాంతి తీసుకుంటున్న ఆయన, పూర్తిగా కోలుకున్న వెంటనే తన తదుపరి చిత్రం 'డ్రాగన్' షూటింగ్‌ను పునఃప్రారంభిస్తాడు.




## చిక్ కేఫే స్టైల్‌లో పూజా హెగ్డే గ్లామర్ షో.. యెల్లో డ్రెస్ హైలైట్!

విదేశీ వీధుల్లో, ఒక వినూత్నమైన కేఫే బ్యాక్‌డ్రాప్‌లో దిగిన ఆమె లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. బుట్టబొమ్మ పూజా హెగ్డే మరోసారి తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు.



విదేశీ వీధుల్లో, ఒక వినూత్నమైన కేఫే బ్యాక్‌డ్రాప్‌లో దిగిన ఆమె లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పసుపు రంగు బాడీకాన్ డ్రెస్‌లో తన స్టైలిష్ లుక్స్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్నారు. క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ షేర్ చేసిన ఈ గ్లామరస్ పిక్స్ అభిమానులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫొటోషూట్ విశేషాలు మీకోసం ప్రస్తుతం వెకేషన్ మూడ్‌లో ఉన్న పూజా హెగ్డే, బుడాపెస్ట్‌లోని ఒక వినూత్నమైన కేఫేలో ఈ సరదా ఫొటోషూట్ చేశారు. గోడల నిండా చేతిరాత నోట్లు, నేలపై ఎండుగడ్డి చల్లి ఉన్న క్రియేటివ్ కేఫేలో ఒక కలప స్టూల్‌పై కూర్చుని ఆమె క్యూట్‌గా ఫోజులిచ్చారు. "పుట్ ద పెస్ట్ ఇన్ బుడాపెస్ట్" అని తన ఫొటోలకు ఇచ్చిన సరదా క్యాప్షన్ నెటిజన్లను భలే ఆకట్టుకుంటోంది. యెల్లో అవుట్‌ఫిట్ అట్రాక్షన్: ఈ ఫొటోషూట్‌లో పూజా హెగ్డే ధరించిన యెల్లో కలర్ ఫిట్టెడ్ మినీ డ్రెస్ ఆమె అందాన్ని మరింత పెంచింది. డీప్ వి-నెక్‌లైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్‌కు తోడు ఓవర్ సైజ్డ్ క్రీమ్ షేడ్ సన్ గ్లాసెస్, కలర్‌ఫుల్ ప్యాటర్న్ వేస్ట్ బ్యాగ్ మరియు హైహీల్డ్ మెటాలిక్ ప్లాట్‌ఫార్మ్ శాండల్స్‌ను మ్యాచ్ చేశారు. ఇక తన పక్కనే కలర్‌ఫుల్ బ్యాగ్ ఉంచి, ఒక చేతితో జుట్టును సరిచేసుకుంటూ ఆమె ఇచ్చిన క్యూట్ స్మైల్ నెటిజన్లను ఫిదా చేస్తోంది. తొలి అడుగు నుంచి సౌత్, నార్త్ పాన్ ఇండియా రేంజ్: 'ముగమూడి' అనే తమిళ సూపర్ హీరో చిత్రంతో వెండితెరకు పరిచయమైన పూజా, తెలుగులో 'ఒక లైలా కోసం', 'ముకుంద' చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'మొహెంజోదారో'తో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. 'దువ్వాడ జగన్నాథమ్', 'మహర్షి', 'అల వైకుంఠపురములో', 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్' వంటి వరుస హిట్‌లతో టాలీవుడ్‌లో అగ్ర నటిగా నిలిచారు. ఇక విజయ్ సరసన 'బీస్ట్', ప్రభాస్ సరసన 'రాధే శ్యామ్' వంటి భారీ చిత్రాల్లోనూ మెరిసారు. చేతినిండా క్రేజీ ప్రాజెక్ట్‌లు: ఇటీవలే హిందీ థ్రిల్లర్ 'దేవా', సూర్యతో కలిసి 'రెట్రో', అలాగే 'కూలీ' సినిమాలో ప్రత్యేక పాత్రలో మెరిసిన పూజా హెగ్డే, నటించి అలరించారు. ఇక ఇటీవల వరుణ్ ధావన్‌తో కలిసి 'హై జవానీ తో ఇష్క్ హోనా హై', విజయ్ కాంబినేషన్‌లో 'జన నాయగన్', మూవీస్ తో ప్రేక్షకుల ను పలకరించారు.

# ఎన్టీఆర్ గారిని ట్రోల్ చేయలేదు.. కొరియన్ కనకరాజు టీమ్ క్లారిటీ

మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లేటెస్ట్ సినిమా కొరియన్ కనకరాజు ఈరోజు థియేటర్లలోకి వచ్చిన విషయం తెలిసిందే. మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన లేటెస్ట్ సినిమా కొరియన్ కనకరాజు ఈరోజు థియేటర్లలోకి వచ్చిన విషయం తెలిసిందే. డైరెక్టర్ మేర్లపాక గాంధీ తెరకెక్కించిన ఈ సినిమాకి నిన్న రాత్రి పడిన ప్రీమియర్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ప్లాన్ చేసిన వందకు పైగా ప్రీమియర్ షోలు అన్నీ హౌస్ ఫుల్ అవ్వడంతో మంచి స్టార్ట్ అయితే లభించింది. ఇక ఈరోజు ఉదయం ఆటల నుంచి పబ్లిక్ మౌత్ టాక్ పాజిటివ్ గా ఉండటంతో బుక్ మై షో యాప్ లో ఈ సినిమా బలంగా ట్రెండ్ అవుతోంది. అయితే సినిమాకు వస్తున్న రెస్పాన్స్ ను చూసి చిత్ర యూనిట్ మీడియాతో ముచ్చటించి తమ సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సినిమా రిలీజ్ కు ముందు తాను చాలా టెన్షన్ పడ్డానని హీరో వరుణ్ తేజ్ ఓపెన్ గా వివరణ ఇచ్చారు. కానీ నిన్న రాత్రి ప్రీమియర్స్ నుంచి వస్తున్న టాక్ చూశాక తన మైండ్ చాలా రిలాక్స్ అయిందని అన్నారు. తన కెరీర్ లో దాదాపు ఆరు ఏళ్ల గ్యాప్ తర్వాత మళ్లీ ఇంత పెద్ద సక్సెస్ చూడటం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. థియేటర్లలో స్క్రీన్ మీద తన యాక్టింగ్ కు జనాల నుంచి మంచి అప్లాజ్ వస్తోందని వరుణ్ తేజ్ చెప్పుకొచ్చారు. సినిమాలో ముఖ్యంగా కమెడియన్ సత్యతో కలిసి చేసిన కామెడీ సీన్స్ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తున్నాయని టాక్ వస్తోంది. ఈ ట్రాక్ సినిమాకు బాగా ప్లస్ అయిందని ఆయన అన్నారు. అదే క్రమంలో సోషల్ మీడియాలో సీనియర్ ఎన్టీఆర్ గారిని ట్రోల్ చేశారంటూ వస్తున్న వార్తలపై డైరెక్టర్ మేర్లపాక గాంధీ నేరుగా స్పందిస్తూ అభిమానులకు ఒక క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. సినిమాలో కమెడియన్ సత్యతో చేయించిన ఇమిటేషన్ కేవలం ఆ సిట్యువేషన్ కి తగ్గట్టుగా సరదా కోసం డిజైన్ చేసింది మాత్రమేనని డైరెక్టర్ గాంధీ వివరణ ఇచ్చారు. అంతటి గొప్ప లెజెండరీ నటుడిని కించపరిచే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని చెప్పారు. కావాలని తప్పుగా చూపించాలనే ఆలోచన తమ టీమ్ లో ఎవరికీ లేదని ఆయన వెల్లడించారు. ఎక్స్ ప్రెస్ రాజా తర్వాత తనకు మళ్లీ దొరికిన బెస్ట్ కమర్షియల్ సక్సెస్ ఇదేనంటూ సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ఆయన స్పెషల్ గా థాంక్స్ చెప్పారు. ఈ సినిమా విజయంతో తన కొడుకు వాయువ్ తేజ్ తనకు బాగా కలిసొచ్చాడని వరుణ్ తేజ్ ఈ మీట్ లో ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. బాబు పుట్టిన తర్వాత బాక్సాఫీస్ దగ్గర ఇలాంటి ఒక సాలిడ్ హిట్ అందుకోవడం నిజంగా తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఇన్నాళ్లుగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న తనకు ఈ రిజల్ట్ ఒక కొత్త ఎనర్జీ ఇచ్చిందని అన్నారు. ఇక సినిమా రిలీజ్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి గారు కూడా తనతో ఫోన్లో మాట్లాడారని వరుణ్ తేజ్ ఈ సందర్భంగా వెల్లడించారు. సినిమాకు వస్తున్న పాజిటివ్ టాక్ గురించి తెలుసుకుని ఆయన దాదాపు అరగంట పాటు తనతో ముచ్చటించారని చెప్పారు. త్వరలోనే ఆయన కూడా సినిమా చూసి తన ఫీడ్ బ్యాక్ ఇస్తారని వరుణ్ ఆనందం వ్యక్తం చేశారు.



Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555